

పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలో పలు గ్రామాలలో రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. కె.గంగవరం గ్రామం ఆర్అండ్బి రోడ్డు నుంచి పెద్దింశెట్టి వారి పాలెం, కోటిపల్లి ఆర్అండ్బి రోడ్డు నుంచి పాత కోట, కోట గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు నుంచి రాజవేరి, బట్లపాలిక గ్రామం నుంచి కావూరి వారి పేట, ఎర్రపోతవరం గ్రామం నుంచి రాళ్లగుంట గ్రామం వరకు రోడ్లు నిర్మిస్తారు. మంత్రి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం, కె.గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

రోడ్లపైనే ధాన్యం రాశులు

- ఆర్ఎస్కెల చుట్టూ తిరుగుతున్న రైతులు
- ధాన్యం కొనుగోలు టార్గెట్ అయిపోయిందంటున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఆత్రేయపురం

దాళ్వా సీజన్లో వరి పంట రైతులు ఆశించినట్లుగా ఆశాజనకంగా దిగుబడి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ధాన్యం రైతు భరోసా కేంద్రాలకు తరలించిన 24 గంటల్లోనే రైతు వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమ కావడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం చేశారు. కానీ సివిల్ సప్లై అధికారులు రైతు సేవా కేంద్రాల ద్వారా 35 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ అయిపోయిందని చెప్పడంతో రైతులు రైతు సేవా కేంద్రాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న వారి పట్టించుకునే నాథుడే లేడు.

మండలంలోని 17 గ్రామాలలోని రైతులు 4500 ఎకరాలలో దాళ్వా సీజన్లో వరి పంట వేశారు . ప్రకతి అనుకూలించడం తోపాటు వరి పైరు కూడా తెగులు సోకకుండా రైతుకు అనుకూలంగా పంట ఎకరానికి 60 బస్తాల నుండి 65 బస్తాల వరకు దిగుబడి వచ్చింది. దీంతో కౌలు రైతులు సైతం సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా 75 కేజీలు రూ.1726 మద్దతు ధర ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారంమండలంలోని 17 గ్రామాలలో 4500 ఎకరాలలో వరి పంట ఎకరానికి సగటున 53 బస్తాలు పండినట్లుగా 17 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అంచనా వేశారు. కానీ ఎకరానికి దిగుబడి సుమారుగా 65 బస్తాల వరకు రావడంతో 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు 12,100 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంకా అధికారుల లెక్కల ప్రకారం 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పొలాల్లో రోడ్ల పైన ఉంది. రైతులు సేవా కేంద్రాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయండి సిబ్బందిని అడుగుతుంటే ధాన్య కొనుగోలు టార్గెట్ అయిపోయింది కంప్యూటర్ ఒపెన్ అవ్వట్లేదు అంటూ చెప్పడంతో ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు వెను తిరుగుతున్నారు.



ధాన్యం రాశులు

ఇది అదునుగా దళారులు రైతులు వద్ద నుంచి బస్తా ధాన్యాన్ని రూ.1300కు కొనుగోలు చేస్తామంటూ చెప్పడంతో కొంతమంది రైతులు అయిన కాడికి అమ్ముకుని అప్పులు పాలు అవుతున్నారు గత వైసిపి ప్రభుత్వం లో రైతుల వద్ద నుండి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడానికి ఆలస్యం చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం రైతు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాలోకి డబ్బులు జమ చేస్తున్నామంటూ కుంటి సాకులు చెప్పి రైతు పండించిన ధాన్యంలోని 40 శాతమే కొనుగోలు చేయడంతో మిగతా 60 శాతం రైతు ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టాలు ఊబిలో కురుకు పోతున్నారు . కూటమి ప్రభుత్వం మాత్రం రైతు వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని దళారులను నమ్మి మోసపోవద్దంటూ చెప్పే ప్రకటనలు పేపర్లకే పరిమితం అవుతున్నాయి.. హనుమంతు వెంకట్రావు అనే కౌలు రైతు ఆరు ఎకరాలు వరి పంట మోసులు చేసి 25 రోజులు కావస్తున్న నేటికీ అతని ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు లేవు రోజు కాళ్లు అరిగేలా రైతు సేవా కేంద్రాల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు.

18 రోజుల నుంచి ధాన్యం రోడ్లపైనే ఉంది



ఐదు ఎకరాలు వరి పంట మాసూళ్లు చేసి 18 రోజులు అవుతోంది. ధాన్యాన్ని బస్తాల్లో పట్టి రైతు సేవా కేంద్రానికి వెళితే టార్గెట్ అయి పోయింది. కంప్యూటర్ లాగిన్ అవటం లేదు అంటూ సిబ్బంది చెబుతున్నారు . ఎన్నిసార్లు కాళుఅరిగేలా తిరిగిన టార్గెట్ అయిపోయింది అంటున్నారు దీంతో మేము ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నాం. ఒకపక్క ఈదు రు గాలులు వర్షాలతో ధాన్యం తడిసి మొక్కలు వచ్చే ప్రమాదం ఉంది.

- ఉండ మడతల సూర్యనారాయణ కౌలు రైతు, లొల్ల

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

. క్రీడాకారులు క్రీడల పట్ల స్ఫూర్తిని, ఆసక్తిని పొంది పలువురికి ఆదర్శంగా నిలవాలని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. శుక్రవారం స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియం నందు వార్షిక వేసవి శిక్షణ శిబిరాలు-2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన సంబంధించిన క్రీడా పరికరాలను జెసి టి.నిషాంతి, అమ్ముడ ఛైర్మన్ అల్లాడి స్వామి నాయుడులు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా క్రీడల పట్ల ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తూ యువతకు భరోసాగా నిలుస్తోందన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో క్రీడా స్ఫూర్తితో ప్రపంచ స్థాయిలో రాణించి కోనసీమ జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయాలన్నారు. ఎస్ యానాం బీచ్ నందు అంతర్జాతీయ నమూనా కొలతలతో క్రికెట్ స్టేడియం ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ స్టేడియం నిర్మాణాన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. జెసి మాట్లాడుతూ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యం లోవార్షిక వేసవి శిక్షణ శిబిరాలు 2025 ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు 8 నుంచి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు 50 చోట్ల శిక్షణ శిబిరాలను వ్యాయామ ఉపాధ్యా యుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శిబిరాలను శిక్షకులతో త్రీ మెన్ కమిటీ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. చివరిగా శిక్షణా శిబిరాలకు క్రీడా పరికరాలను వారి చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్.సురేష్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు, జెసి టి.నిషాంతి తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - మండపేట

నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తాననిని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట టిడిపి కార్యాలయంలో నిర్వహించినప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలోఎంఎల్ఎ వేగుళ్ళ మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కషి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేదిక ద్వారా బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, రామచంద్రపురం డిస్ట్రిబ్యూటరీ కమిటి అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

అంగన్వాడీ కేంద్రంలో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

పాతఇంజరంలో శుక్రవారం కిశోర వికాసం వేసవి ప్రత్యేక శిక్షణా తరగతులు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, రక్తహీనత అంటే ఏమిటి,రక్తహీనత బారిన పడితే కలిగే నష్టాలను, ఏవిధమైన ఆహారం తీసుకుంటే రక్తహీనతను అధిగమించవచ్చు అనే విషయాలపై ఐసిడిఎస్ విస్తరణ అధికారి సిహెచ్.నాగలక్ష్మి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి రక్షణ అధికారి శిరీష మాట్లాడుతూ సాధారణంగా కిశోర బాలికలు ఎదుర్కొని అన్ని రకాల సమస్యలకు పరిష్కార మార్గాలను హెల్ప్లైన్ నెంబర్లను తెలిపారు. మహిళా సంరక్షణ కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ విద్య ద్వారా బాలికలకు ఉన్న అనేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలను బాలికలకు వివరించారు. అంగన్వాడీ కార్యకర్త భారతి రక్తహీనతను తగ్గించడానికి ఏవిధమైన ఆహారపు అలవాట్లు పెంపొందించుకోవాలో వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, కృష్ణకుమారి పాల్గొన్నారు.

19 నుంచి డిఎస్సి ఆన్లైన్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం


జిల్లా పరిధిలోని ఎస్సి, ఎస్టి, బిసి, ఇబిసి కులాలకు చెందిన అభ్యర్థులకు ఎపి బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిఎస్సి ఉచిత ఆన్లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తారని జిల్లా బిసి సంక్షేమ సాధికరత అధికారి పి.సత్యరమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులు ఎపి టెట్ పరీక్షలో అర్హత సాదించి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, టెన్త్ , ఇంటర్, డిగ్రీ, బిఇడి, టిటిసి, టెట్ మార్కుల జాబితా, కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలు ఆధార్, బ్యాంకు పాస్ బుక్, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో జిల్లా బిసి సంక్షేమ సాధికరత అధి. కారి కార్యా ల యం అమలాపురం నందు సమ ర్పించా ల న్నారు.వివరాలకు సెల్నెం: 7093401225, 9440403629 సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర 33/11 కెవి సబ్ స్టేషన్లో రెండు కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేయడం పట్ల శనివారం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రామ చంద్రపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కపిలేశ్వరపురం, అంగర, టేకి, మాచర మట్టలు, శ్రీరామపురం, వెదురుమూడి, పడమర ఖండ్రిక, కాలేరు, సుభద్రాపురం, నల్లూరు, నేలటూరు, వల్లూరు గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

కార్టూ'నిజం'



డెంగీ నివారణపై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో వైద్యసిబ్బంది అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా డెంగీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.

అమలాపురం: దోమల నియంత్రణ ద్వారానే డెంగీని అరికట్ట గలుగుతామని అధి కారులు, ప్రజల భాగ స్వామ్యంతోనే దోమల నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొర అన్నారు. జాతీయ డెంగీ దినోత్స వాన్ని పురస్కరించుకొని డెంగీ వ్యాధి నివారణ ర్యాలీని స్థానిక మున్సిప ల్ కార్యాలయం నుంచి గడియారపు స్తంభం సెంటర్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు, రెడ్డి సత్య నాగేంద్ర మణి ,మహిళా ఆరోగ్య కార్యక ర్తలు , ఆశా కార్యకర్తలు, మలేరియా ఫైలేరియా సిబ్బంది, ప్రభుత్వ వైద్యాధి కారులు ఎంఎం.మణిదీప్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎన్ వి రామారావు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంబాజీపేట పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, సూర్య నగేష్ల అధ్యక్షతన డెంగీ దోమలు, జ్వరం గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పరిశీలించండి - శుభ్రం చేయండి- మూతలు పెట్టండి, ఈ మూడు పద్ధతులు పాటించి దోమలను నివారించవచ్చని అవగాహనా ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణ చర్యలకు సంబంధించిన కరపత్రాలు అందించారు. అనంతరం డిఎంఒ ఎన్.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 'డే ఫ్రై డే' కార్యక్రమంలో భాగంగా మాచవరం-1 సచివాలయం పరిధిలో హడ్కో కాలనీ ప్రాంత ప్రజలకు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త చర్యలు వివరించారు. డెంగీ జ్వరాలు ఏ విధంగా వ్యాపిస్తాయో అవగాహన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బి.అప్పారావు, పిహెచ్ఎన్ భూలక్ష్మి, ఎంపి హెచ్ ఎ(ఎస్)ఎన్.మధుబాబు, హెల్త్ అసిస్టెంట్లు జెవిఎస్ఆర్.ప్రసాద్, ఎఎన్ఎమ్లు, ఆశావర్కర్లు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండలంలో జి.వేమవరం, టి.కొత్తపల్లి, కేశనకుర్రు పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగీ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కేశనకుర్రు పిహెచ్సి డాక్టర్ ఎం.ఎస్.రాజేష్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటే డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా నివారించ వచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.అనూష, .మలేరియా సబ్ యూనిట్ అధికారి పిఎస్వి.రాజ్ కుమార్, ఎం.పి.హెచ్.ఇ.ఒ ఎం.వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్స్ కె.రమేష్, ఎం.సూర్యకుమారి,ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బందికి డెంగీ వ్యాధి నివారణ చర్యలపై డాక్టర్ స్వర్ణలత అవగాహన కల్పించారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో సిహెచ్ఒ. సత్యవతి, సూపర్వైజర్ సత్యన్నారాయణ, ఎఎన్ఎమ్లు, ఆశా వర్కర్స్ పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్డి.రత్న కుమారి ఆధ్వర్యం డెంగీ నివారణ దినోత్సవ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంగర బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు .కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, డివిజనల్ ఎన్ఎల్ఇపి నోడల్ ఆఫీసర్ సిహెచ్.సూర్యారావు, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటిస్తూ ప్రతి వారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగీ నిర్మూలించవచ్చునని జిల్లా అదనపు వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎన్.లక్ష్మీస్నేహ, డి.సాయికిషోర్, డి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పిహెచ్సి కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో డెంగీ నివారణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి.సూర్య నారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్,బాలామణి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** డెంగీ దినోత్సవం సందర్భంగా ఉప్పలగుప్తం పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎల్. నాగార్జున మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎం.విజయలక్ష్మి, సూపర్వైజర్ ఐ. చిట్టిబాబు, పిహెచ్సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** డెంగీ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలలో ర్యాలీలు నిర్వహించడం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆత్రేయపురం, ర్యాలి పిహెచ్సి వైద్యాధికారులు సౌమ్య, హైమ శ్రీ, వైద్య సిబ్బంది అరుణ కుమారి, సూపర్ వైజర్ సూర్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** మండల పరిధిలోని కొత్తలంక పిహెచ్సి వద్ద డెంగీ డే సందర్భంగా సిబ్బంది ఏర్పాటు చేసిన అవగహనా ర్యాలీని కొత్తలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్.ముఖుంద ప్రారంభించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ కపాభాయి, సూపర్ వైజర్ శ్రీనివాస్, శాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన అవగాహనా ర్యాలీని వైద్యాధికారి బి.శ్రీ పూజా ప్రారంభించారు.



అమలాపురంలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ దుర్గారావు దొర



అంబాజీపేట పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ



చొప్పెల్ల పిహెచ్సి వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది



ఉప్పలగుప్తంలో అవగాహనా ర్యాలీ

యువత ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

యువత ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వర రావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నందు ఇన్స్టిట్యూట్ బెంగళూరు సహకారంతో కార్లెట్ సిస్టర్స్ ఆఫ్ థెరిసా, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్, సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక విషయాలపై విరివిగా అవగాహనా సదస్సులు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ ఆంధ్ర మరియు తెలంగాణ కో-ఆర్డినేటర్ జి.కరుణారావు మాట్లాడుతూ గ్రామీణ సమాజంలోని యువతకు ఆర్థిక నైపుణ్యాలు మరియు వారి అభివృద్ధికి దోహదం చేసే కార్యక్రమాలు ప్రగతికి బాటలు వేస్తాయన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పులెపు వెంకటేశ్వరరావు, జై భీమ్ చంద్ర పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వరరావు, ఎన్.సంజయ్ (సత్యం చారిటబుల్ ట్రస్ట్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు

చలివేంద్రంలో మజ్జిగ వితరణ

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ జాతీయ రహదారి చెంతన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవికాల మజ్జిగ చలివేంద్రం బాటసారుల దాహార్తిని తీరుస్తుంది. గత పది సంవత్సరాల నుండి ఎంతోమంది దాతల సహకారంతో ఈ చలివేంద్రం కొనసాగుతుంది. అయితే శుక్రవారం గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, వీరీ సందీప్ కలిసి ఒకరోజు మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గొడవర్తి దుర్గాప్రసాద్, తమలంపూడి నాగ వెంకట సత్యానారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్ దేశ సమగ్రతకు నిదర్శనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయం దేశ ఔన్నత్యానికి, దేశ సమగ్రతకు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం కె. గంగవరం మండలం ఎర్ర పోతవరం గ్రామంలో అమర జవాన్ లకు ఘన నివాళులు అర్పిస్తూ తిరంగ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్న జవాన్ల సేవలు మరువలేనివన్నారు. త్రివిధ దళాలకు అండగా నిలిచిన దేశ ప్రజలందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరంగా యాత్రలో భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు ,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు. భారత సైన్యంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన జవానులు లంక సత్యనారాయణ, కె.కృష్ణమూర్తి, ఏలూరి భద్రరావు, టేకుమూడి నాగేశ్వరరావు లను మంత్రి , అధికారులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



మాజీ సైనికులకు సన్మానించిన మంత్రి సుభాష్

19న శ్యాంబాబు సంతాప సభకు తరలి రావాలి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

కాకినాడలో ఈ నెల 19న నిర్వహిస్తున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొండేపూడి శ్యాంబాబు సంతాప సభకు మాదిగలంతా తరలిరావాలని ఎంఆర్పిఎస్ సమావేశం కోరింది. ఈ మేరకు నంగవరంలో శుక్రవారం ఎంఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు భైరవమూర్తి మాట్లాడుతూ శ్యాంబాబు సంతాప సభలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ పాల్గొంటున్నారని అన్నారు. మాదిగలంతా సంతాప సభకు తరలి రావాలని కోరారు. సమావేశంలో ఎంఆర్పిఎస్ నాయకులు ఉందుర్తి ప్రకాష్, దిగుమర్తి ప్రసాద్, రాజేష్, వంగలపూడి కుమార్ రాజా, సత్తాల శ్రీనుబాబు, సవరపు నందు, వంగలపూడి జాన్ ప్రవీణ్, చిన్న కుమార్, శ్రీను,లంక నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్పిఎస్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆక్రమణల నివారణకు చర్యలు : జెసి

ప్రజాశక్తి - కాకినాడ



అధికారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

జిల్లాలోని చెరువులు, కాలువలు, డ్రెయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వాటర్ బాడీస్ సంరక్షణపై జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ తొలి సమావేశం జెసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణలు, దుర్వినియోగాల వల్ల జలవనరులు అంతరించి దుష్పరిణామాలకు దారి తీసే పరిస్థితులు ఉంటాయన్నారు. కావున రెవెన్యూ అధికారుల అధ్యక్షతన, మున్సిపల్, పంచాయితీ, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులు సభ్యులుగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఈ వాచ్ డాగ్ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా రికార్డులలో నమోదైన చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, డ్రెయిన్లు తదితర వాటర్ బాడీస్ వివరాలను పరిశీలించి, వీటిలో ఇప్పటికే గురైన వ్యవస్థలను గుర్తించాలని, అలాగే ఇకపై ఆక్రమలు జరుగకుండా నిరోధించాలని ఆదేశించారు. ఇరిగేషన్, పంచాయితీ, మున్సిపల్, కుడా యాజమాన్యంలో ఉన్న చెరువులకు కంచెలు ఏర్పాటు ద్వారా పరిరక్షించాలని సూచించారు. కాలువలు, చెరువుల గట్లను డంపింగ్ యార్డులుగా వాడకూడదన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లోని కాలువ గట్లపై కొబ్బరి బొండాలను, కూల్చిన భవన శిధిలాలు డంప్ చేయడం వల్ల ప్రవాహాలు కుచించుకుపోతున్నాయని, కాలువలను ధ్వంసం చేస్తున్నా వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లోని జనావాసాల మురుగునీరు కాలువలు, చెరువుల్లోనికి విడిపెట్టకుండా నిరోధించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి జిల్లాలోని వాటర్ బాడీల వివరాలు, వాటిలో జరిగిన ఆక్రమణలు, ఆక్రమణ విస్తీరణంలో ఉన్న పంటల సాగు, సివిల్ నిర్మాణాలు వివరాలు, కోర్టు వివాదాలు, ఇకపై ఆక్రమణలకు గురికాకుకండా చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జె.వెంకటరావు, మున్సిపల్ ఆర్‌డి. ఆర్.నాగనరశింహారావు, డిపిఒ వి.రవికుమార్, ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఇఇ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రెయినేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇద్దరు మహిళల అరెస్ట్

ప్రజాశక్తి - శంఖవరం

ఆర్‌టిసి బస్సుల్లో జరిగిన రెండు చోరీ కేసుల్లో ఇద్దరి మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఈ కేసులకు సంబంధించిన వివరాలను ఎస్ఐ హరిబాబు వెల్లడించారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణికుల దృష్టిని మళ్లించి చోరీలకు పాల్పడిన వారిపై నమోదు అయిన కేసుల్లో విచారిస్తున్న నేపథ్యంలో అన్నవరం ఆర్‌టిసి బస్టాండ్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు మహిళలను అదుపులో తీసుకుని విచారించినట్లు తెలిపారు. అన్నవరం స్టేషన్ పరిధిలో చోరీ అయిన బంగారం కేసులోనూ, ప్రత్తిపాడు స్టేషన్ పరిధిలో రూ.1.50 లక్షల నగదు చోరీ కేసులో ముద్దాయిలైన నక్క వెంకటేష్, నక్క మంగలను అరెస్టు చేసి వారి నుంచి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బస్సులో ప్రయాణం చేసినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవి సెలవులు దృష్ట్యా ఎవరైనా తమ ఊరు విడిచి వేరే ప్రాంతానికి వెళ్లేటప్పుడు ఇంటికి తాళాలు వేయడంతోపాటు, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

చోరీ కేసులో నిందుతుని అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల పరిధిలో ద్విచక్రవాహనాలను చోరీలు చేసే నిందుతుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాల ప్రకారం. .గంగవరం మండలం రామదేవపురం గ్రామానికి చెందిన ఎస్.రామకృష్ణ పలు ద్విచక్రవాహనాలను దొంగిలించాడు. జగ్గంపేట పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయిన కేసుల్లో అతనిని అరెస్టు చేసి 5 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

గడ్డి మందు తాగిన యువకుని మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్థానిక గణేష్ కాలనీకి చెందిన పిట్ట రాజేష్ (23) మృతి చెందాడు. 20 రోజుల క్రితం సామర్లకోట బ్రౌన్ పేట సెంటర్లో మెయిన్ రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేస్తున్న పిట్ట రాజేష్ వీడియోలను తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని కొందరు యువకులు బెదిరించారు. మనస్థాపానికి గురైన అతను గత నెల 25వ తేదీ రాత్రి గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. నాటి నుంచి కాకినాడలో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే గురువారం అతని ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

60 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 60 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ దుర్గార్జునరావు తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసామన్నారు. దీనికి సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. జె.కొత్తూరు గ్రామంలో బెల్లం వ్యాపారిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ప్రసాదరావు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఘర్షణ -21 మందికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జి.రాగంపేట గ్రామంలో ఒక వివాహ వేడుకలో ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో 21 మంది స్వల్పంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. జి.రాగంపేట గ్రామంలో శుక్రవారం ఉదయం జి.రాగంపేటకు చెందిన అబ్బాయికి, ఐ.పోలవరం మండలం ఎదురులంక పంచాయతీ గుత్తుల వేమవరంకు చెందిన అమ్మాయికి వివాహం జరిగింది. అనంతరం డిజె పాటలు విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో 21 మంది స్వల్పంగా గాయపడగా వారిని పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఇంటి వద్ద నుంచి అదృశ్యమైన వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి నది చెంతన ఉన్న వ్యవసాయ పొలంలో శుక్రవారం వెలుగుచూసింది. ఎఎస్ఐ సూర్యచంద్రరావు తెలిపిన వివరాలు ఇవి. రావులపాలెంకు చెందిన కుడిపూడి శ్రీను(39) ఇంటి దగ్గర నుంచి అదృశ్యమై అనుమానాస్పద స్థితిలో మృతి చెందారన్నారు. తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతుని 25 గాయాలు ఉండగా, ఘటన స్థలంలోవివరాలు సేకరించామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. దీనిపై మృతుని తండ్రి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

పిడుగుపాటుకు మత్స్యకారుడి మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పిడుగుపాటుకు వేటాడుతున్న మత్స్యకారుడు మృతి చెందాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చల్లపల్లి పంచాయితీ తీర గ్రామమైన వాసాలతిప్పకు చెందిన కర్రి లీలా కృష్ణ (39) శుక్రవారం ఉదయం గ్రామంలోని చెరువుల వద్దకు వేటకు వెళ్ళాడు. లీలా కృష్ణ చేపల వేటాడుతుండగా అకస్మాత్తుగా అతనిపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లీలా కృష్ణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి లీలా కృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎక్సైజ్ దాడుల్లో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని కోమటికుంట పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు దేవరపల్లి ప్రోహిబిషన్ ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ దాడులలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లపు ఊటను ధ్వసం చేసినట్లు తెలిపారు. సారా తయారు చేస్తున్న చుక్కా సుబ్బారావును అరెస్టు చేసినట్టు తెలిపారు. గోపాలపురంలో సారా అమ్ముతున్న ఒకరిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - తాళ్ళరేవు



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపిపి సునీత

మండలంలో సుమారు రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపిపి ఎంపిపి రాయుడు సునీత తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపి హరీష్ మాధుర్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సహకారంతో మండలంలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.కోటితో అన్ని గ్రామాల్లోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఉపాధి హామీ పథకంలో రూ.10 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేశామని తెలిపారు. మరో రూ.3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మండల అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపి, ఎంఎల్‌ఎలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపిఒ సత్యనారాయణ, టిడిపి నాయకులు రాయుడు గంగాధర్ పాల్గొన్నారు.

ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌కు కుమార్ అభినందన

ప్రజాశక్తి - సామర్లకోట



జవహార్‌ను సత్కరిస్తున్న కుమార్, యార్లగడ్డ శేఖర్

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ పదవిని కెఎస్.జవహార్‌కు ఎఐఎండిఎస్ జాతీయ అధ్యక్షులు, టిడిపి నాయకులు కాపవరపు కుమార్ అభినందనలు తెలిపారు. శుక్రవారం స్థానిక బళ్ళ మార్కెట్ సెంటర్‌లోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినట్టు తెలిపారు. పార్టీ కోసంకష్టపడిన జవహార్‌కు ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ పదవి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తింపును ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు యార్లగడ్డ శేఖర్, సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడబాల వీరభద్రరావు, వనమాడి ఉమాశంకర్, కాపవరపు జాను, బోస్, పాల్గొన్నారు.

21 నుంచి 24 వరకు ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - కాకినాడ

సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు నిర్మిస్తున్న భారత్ మాల జాతీయ రహదారి నిర్మాణపనుల్లో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు సామర్లకోట నుంచి కాకినాడ కలెక్టరేట్ వైపు వచ్చే కెనాల్ రోడ్డు రహదారికి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లుకలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట రోడ్డు ముత్యాలమ్మ గుడి దగ్గర ఓవర్ బ్రిడ్జి గడ్డర్ లాంచ్ పనుల వల్ల నాలుగు రోజులు ట్రాఫిక్ నిలుపుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే అచ్చంపేట నుంచి సామర్లకోట వరకు జరుగుతున్న రహదారి పనుల్లో భాగంగా అచ్చంపేట జంక్షన్‌లో గడ్డర్లు లేపుతున్నందున ఈ నెల 27, 28 తేదీలలో (రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు) రెండు రోజుల పాటు ట్రాఫిక్ మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, వాహనదారులు గమనించి పోలీసు వారు సూచించిన మార్గాలలో తమ వాహనాలను నడుపుకోవాలని కలెక్టర్ తెలిపారు.

పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణించరాదు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణించరాదని పోలీసు కానిస్టేబుల్ దిలీప్‌కుమార్ సూచించారు. శుక్రవారం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మానవ తప్పిదాలేనని అన్నారు. వేగంగా వాహనాలు నడపడం, మద్యం తాగి వాహనాన్ని నడపడం, ఓవర్ టేకింగ్, రోడ్డు నిబంధనలు పాటించకపోవడం వలన అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

రాయితీ రుణాలపై అవగాహన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రుణాలపై డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉప్పాడ మహిళా సమాఖ్య కార్యాలయంలో మత్స్యకార మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిపిఎం బాబురావు మాట్లాడారు. ఎండు చేపల తయారీపై మత్స్యకారులకు రాయితీ రుణాలను ప్రభుత్వం అందిస్తుందని, మత్స్యకార మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవరావు, వెంకటేశ్వరరావు, డిఐసి విజయ్‌కుమార్, ఎపిఎం తవుడు, సిసి రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ ప్రతిభను చాటుకున్న విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఇ సెట్ సత్తా చాటిన ఆదిత్య విద్యార్థులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఇ-సెట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ ఎన్ సతీష్‌రెడ్డి తెలిపారు. ఎపి ఇ-సెట్ 2025 పరీక్ష ఫలితాలలో తమ ఆదిత్య విద్యార్థులు మద్దారి వినయ్ స్టేట్ 5వ ర్యాంకు, చీకోలు అమృత స్టేట్ 8 ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయి టాప్ 10లో 2 ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. వీటితోపాటు 100 లోపు మొత్తం 41 ర్యాంకులను తమ కళాశాల విద్యార్థులు సొంతం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్, డీన్ ఎవి.మాధవరావు, అసోసియేట్ డీన్ పి.శ్రీనివాస్ వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.



విజయం సాధించిన హరికృష్ణ, చరణ్ రామ్

బాడ్మింటన్‌లో హరికృష్ణ ప్రతిభ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని అచ్చంపేటకు చెందిన వి.హరికృష్ణ తోటి క్రీడాకారుడు టి.చరణ్‌రామ్‌తో కలిసి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ బాడ్మింటన్ బాయ్స్ డబుల్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభను చాటాడు. మే 13న బీహార్‌లో జరిగిన బాడ్మింటన్ బాయ్స్ డబుల్స్ విభాగంలో తమిళనాడుకి చెందన నెంబర్ వన్ సీడ్ విశ్వజిత్‌రాజ్, నిరంజన్‌పై 19 - 21, 21 - 19, 21 - 16 తేడాతో విజయం సాధించారు. ఖేలో ఇండియా బ్యాడమెంటేన్‌లో ప్రతిభను కనపరచిన హరికృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు.

వైద్యానికి ఎంఎల్ఎ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సామర్లకోట



బాజతునికి నగదును అందిస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని హుస్సేన్ పురం గ్రామానికి చెందిన పుప్పాల పూర్ణదుర్గాప్రసాద్ వైద్యానికి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. హుస్సేన్‌పురం గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి బాధితుడు అనారోగ్య పరిస్థితిని ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన రూ.50 వేలు ఆర్థిక సాయం చేయడంతోపాటు, అతని ఆరోగ్య భద్రత కోసం అవసరమైన సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారని బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట చిన్నఅప్పారావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ర్యాంపుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఇసుక రీచ్‌ల నుంచి లోడుతో వెళుతున్న వాహనాల నుంచి జారి పడుతున్న ఇసుక వల్ల ప్రమాదాలు జరగకుండా ర్యాంపుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి తహశీల్దారు భారతి, ఎస్ఐ టి.రామకృష్ణ సూచించారు. బోట్ మాన్ సొసైటీ సభ్యులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఇసుక లోడుతో బయలుదేరిన లారీల నుండి ఇసుక రోడ్డుపై పడడంతో తరచూ వాహనదారులు ఇబ్బందులు గురి అవుతుండడంతో ప్రమాదాల నివారణకు కొన్ని ప్రాంతాల్లో, ముఖ్య కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు బిసినప్పటికీ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి రావడంతో ఈ సమావేశం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఇసుక లోడుతో వెళ్లే లారీలపై బరకాలు కప్పడంతోపాటు ఆయా రాంపుల వద్ద అద్దాలు ఏర్పాటు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిం చారు. సమావేశంలో ఆర్ఐ రామకృష్ణ బోట్ మెన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో యువతకు ఉద్యోగ భరోసా

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర యువతకు ఉద్యోగ భరోసా కల్పించే విధంగా నైపుణ్య శిక్షణ కార్పొరేషన్ పని చేస్తుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ శుక్రవారం తెలిపారు. విజవాడలోని నైపుణ్య శిక్షణ కార్పొరేషన్ కార్యాలయంలో ఎండి జి.గణేష్‌కుమార్‌తో ఎంపీ హరీష్ సమావేశమయ్యారు. ఇటీవల ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో హరీష్ జరిపిన చర్చల కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ కార్యక్రమాల పురోగతి, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై ఈ సమావేశంలో సమీక్షించా మన్నారకు. ఈ ప్రాజెక్టులో ఎదుర్కొంటున్న సమస్యలను, సవాళ్లను వారిని పరిష్కార మార్గాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.య ువతను నైపుణ్యంలో తీర్చిదిద్ది వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ లక్ష్యాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆత్మనిర్భర్ భారతదేశం దిశగా ముందుకు వెళ్లేందుకు దోహదం చేస్తున్నాయని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

ఇసెట్ ర్యాంకర్లకు పలువురి అభినందనం

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల ఇసెట్ ఫలితాల్లో పలువురు ప్రతిభ కనబరచి ర్యాంకులు సాధించారు. వీరికి పలువురు శుక్రవారం అభినందనలు తెలిపారు.వివరాలు ఇవి..

అమలాపురం: ఇటీవల ప్రకటించిన ఇ సెట్ లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం లో అమలాపురానికి చెందిన పితాని యజ్ఞేశ్వరి రాష్ట్ర స్థాయి 28వ ర్యాంక్ సాధించింది. శు ఆమెకు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇఇ అన్యం రాంబాబు, ఇఇ పులి రామకృష్ణా రెడ్డి, కాంట్రాక్టర్ ఆంజనేయరెడ్డి, ఎఇఇలు సత్యనారాయణ, కొండలరావు తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు. **మామిడికుదురు:** ఎపి ఇసెట్‌లో (అగ్రికల్చరల్ ఇంజినీరింగ్)ఆదుర్రుకు చెందిన గుబ్బల సాయి మణిరత్నం రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించారు. మణిరత్నం తండ్రి లక్ష్మణరావు, తల్లి శ్యామలాదేవి వ్యవసాయం కుటుంబానికి చెందిన వారు. మణిరత్నం మాట్లాడుతూ రైతులకు అందుబాటులో మేలైన యంత్ర పరికరాలు తయారు చేయాలని, అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యముతో వ్యవసాయ శాస్త్ర వేత్త గా గుర్తింపు పొందాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఇ సెట్ లో (బి ఎస్‌సి మ్యాథమెటిక్స్‌లో) మొగలికుదురుకు చెందిన గోగి మోహిని స్పందన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయిలో 8 వ ర్యాంకు సాధించారు. ఆమె తండ్రి సత్యనారాయణ రైతు, తల్లి వెంకటలక్ష్మి గృహిణి. స్పందన మాట్లాడుతూ బిటెక్ పూర్తి చేసి సివిల్స్ చదవాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రమాదవశాస్తు కాలుజారి ఒక యువకుడు గౌతమీ గోదావరి నదిలో గల్లంతైన సంఘటన ఆత్రేయపురంలో చోటుచేసుకుంది. పోలీసు వివరాలు ప్రకారం ఉండ్రాజవరం గ్రామానికి చెందిన తలపాకుల జగపతిబాబు హైదరాబాదులో ఒక కంపెనీలో ఆఫీస్ బాయ్ గా పని చేస్తున్నాడు. ఆత్రేయపురం బుల్లి పేట లో ఉన్న తన మేనమామ కుమారుడు పుట్టినరోజు వేడుకలకు శుక్రవారం వచ్చాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గౌతమి గోదావరి నది తీరానికి బహిర్భూమికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు కాలుజారి గోదావరిలో మునిగి గల్లంతయ్యాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ జగపతిబాబు ఆచూకీ లభ్యం కాలేదు. దీనిపై మేనమామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు...

కౌలు రైతుల గుర్తింపు కార్డుల దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో కౌలు వ్యవసాయం చేస్తున్న రైతులు కౌలు కార్డులు (సిసిఆర్‌సి) పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు శ్రీనివాస్ కోరారు. ఇది కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు పొందడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కౌలు రైతులు తమ దరఖాస్తులను పూర్తి చేసి, అవసరమైన పత్రాలతో పాటు సమర్పించాలని తహశీల్దారు సూచించారు. కౌలు రైతు సాగు చేస్తున్న భూమికి సంబంధించిన వివరాలు, భూ యజమాని పేరుతో సహా స్పష్టంగా పేర్కొనాలని, దరఖాస్తుదారుని ఆధార్ కార్డు కాపీ జతపరచాలని తెలిపారు. ఇటీవల తీసిన పాస్‌పోర్ట్ సైజు ఫోటో, దరఖాస్తుదారుని సంప్రదించడానికి ఫోన్ నంబర్ ఇవ్వాలని తెలిపారు. కౌలు రైతులు ఏ గ్రామంలో వ్యవసాయం చేస్తున్నారో, ఆ గ్రామంలోని విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, గ్రామ వ్యవసాయ సహాయకులకు తమ దరఖాస్తులను అందజేయాలని, ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేస్తామని తెలిపారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సకాలంలో దరఖాస్తు చేసుకుని కౌలు కార్డులు పొందాలని ఆయన సూచించారు.

ఆకతాయిలకు శిక్ష

ప్రజాశక్తి - ఆలమూరు

మండపేట పట్టణంలో గురువారం రాత్రి మద్యం తాగి న్యూసెన్స్ చేస్తున్న పదిమంది నిందితులను స్థానిక ఎస్ఐ అరెస్టు చేసి శుక్రవారం ఆలమూరు సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో వారందరికీ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ రూ.100 జరిమానాతో పాటు వారితో పరిసరాలను శుభ్రం చేయించాలని శిక్షను విధించారు. దీంతో పోలీసుల పర్యవేక్షణలో స్థానిక ట్రెజరీ కార్యాలయాన్ని వారితో అధికారులు శుక్రవారం శుభ్రం చేయించారు.

పంట బోదెలో పూడిక తొలగింపు

ప్రజాశక్తి - ఆలమూరు

పెదపళ్ల గ్రామంలో పంట బోదెలో పూడిక శుక్రవారం తొలగించారు. ఈ పనులను చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ గారపాటి శ్రీనివాసరావు పరిశీలించారు. మండలంలోని పెదపళ్ళ గ్రామంలో మురుగు నీరు పంట బోదెలో నిలువ ఉండి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని శ్రీనివాసరావు దష్టికి రైతులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఎంపిడిఒ ఎ.రాజు, గ్రామ సర్పంచ్ సత్యశ్రీ మెహర్ ప్రసాద్, సెక్రెటరీ వేణిలతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. దీంతో ఎంపిడిఒ రాజు పంచాయతీ అధికారులకు పరిశుభ్రం చేయించాలని ఆదేశించారు. పంటబోదెలో శుక్రవవారం పూడిక తొలగి ంచారు. కార్యక్రమంలో విఆర్‌ఓ ఉదయ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ఆధునికీకరించాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లంక లో రోడ్డు ఆధునికీకరించాలని గ్రామంలో ఓఎన్‌జిసి డ్రిల్లింగ్ సైట్ ఎదుట శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. సుమారు 200 అడుగులు మేర రోడ్డు నిర్మించాలంటూ రైతులు డిమా ండ్ చేశారు. దీనికి సంబంధించి వినతి పత్రాన్ని డ్రిల్లింగ్ సైట్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ కు అందజేశారు.



నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్న కళాకారులు

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కళాజాత బృందంతో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు, సుఖ వ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై వీధి నాటకం ద్వారా వివరించారు. ఈ నెల 13 నుంచి 19 వరకు నటరాజ నిలయ చర్మచిత్ర కళా ప్రదర్శన కమిటీ ద్వారా కళాజాత బృందాలతో వీధి నాటకాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేనేజర్ నవీన్‌చంద్ర, ఆరోగ్య పర్యవేక్షకులు అహ్మద్ భాష, ఐసిటిసి కౌన్సిలర్ ఎన్.లక్ష్మి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెటరీ పరీక్షలు పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట



కళాశాలను సందర్శించిన డిఐఇడి శారద

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీ డియేట్ అడ్వాన్స్ సప్లిమెం టరీ పరీక్షల నిర్వహణను శుక్రవారం డిఐఇడి ఐ.శారద పరిశీలించారు. పరీక్షల నిర్వహణపై ఆమె సంతృప్తి వ్యక్తం చేవారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. 353 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సివుండగా 11 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్టు ప్రిన్సిపల్ సిహెచ్‌ఎల్ శ్రీదేవి తెలిపారు.